విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

ఆదివారం 18 ఆగస్టు, 2024. 4 పేజీలు

ఉపరాష్ట్రపతికి ఘన స్వాగతం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : వెంకటాచలం మండలంలోని స్వర్ణ భారత్ ట్రస్ట్ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యేందుకు విచ్చేసిన భారత ఉప రాష్ట్రపతి జగదీప్‌ధన్‌ఖడ్ దంపతులకు నెల్లూరు పోలీసు మైదానంలో గవర్నర్ అబ్దుల్ నజీర్ దంపతులు ఘన స్వాగతం పలికారు. శనివారం ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా నెల్లూరు పోలీస్ కవాతు మైదానంనకు విచ్చేసిన ఉపరాష్ట్రపతి దంపతులకు జిల్లా మంత్రులు, కలెక్టర్, ఇతర పోలీసు ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖమంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ, జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్, జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్, జాయింట్ కలెక్టర్ కార్తిక్, రాజ్యసభ సభ్యులు బీదమస్తాన్ రావు, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మాజీ మంత్రి కామినేని శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు

ప్రాణ నష్టం జరిగితే గాని స్పందించరా

శిథిల వ్యవస్థకు చేరిన చౌదరిపాలెం వాటర్ ట్యాంక్

విశాలాంధ్ర - కావలి: ఆ ఊరంటే ప్రజాప్రతినిధులకు అధికారులకు నిర్లక్ష్యం ఆ ఊరు గతంలో బై ఎలక్షన్ కు దూరం అరక కొరక వసతులు ఆ ఊరిపై నీలి నీడలు ఎన్నో పోరాటాల నడుమ సాధించుకున్న గ్రామం అదే చౌదరి పాలెం కావలికి కూత వేట దూరంలో ఉన్న ఈ చౌదరి పాలెం గతంలో అనేక సమస్యల మీద పత్రికల్లో వార్తల్లో నిలిచింది. అయితే ఇటీవల చౌదరి పాలెం లో సుమారు అనేక కుటుంబాలకు త్రాగునీరు అందించే పంచాయతీ వాటర్ ట్యాంక్ నేడు శిథిలా వ్యవస్థకు చేరుకుంది. ఆ ట్యాంక్ 4 గోడలు, స్తంభాలు పేచ్చులు ఊడుతూ ఎప్పుడు కూలిద్దో తెలియని విధంగా ఉన్నది ఆ ట్యాంక్ కూలితే ప్రాణాల చేతిలో పెట్టుకొని బయటికి పరిగెత్తాలిసిందే ఆ ట్యాంక్ ద్వారా గ్రామాలకు నీరు 1980-1981 సంవత్సరం ప్రాంతంలో 90,000, లిటరులు 1500జనాభా ప్రాతిపదిక బుడంగుంట నుంచి పైపు లైన్ ద్వారా చౌదరిపాలెం రక్షిత మంచినీటి పథకం ఏర్పడింది ట్యాంక్ శిథిలావస్థలో ఉన్న ముసునూరు రైలు కట్ట వద్ద నుంచి మరో టాంక్ కట్టి మంచినీటి సరఫరా చేయడం జరుగుతూ వస్తుంది ప్రస్తుతం పాత టాంక్ శిథిలా వ్యవస్థకు చేరుకొని కూలి ఇళ్లపై పడే అవకాశం లేకపోలేదు ఈ విషయం పై చౌదరి పాలెం మహిళలు అధికారుల్లారా పట్టించుకోండి మా గోడు వినండి అంటూ వేడుకుంటున్నారు. ప్రాణనష్టం జరగవచ్చు ను అని ఎన్నిసార్లు అర్జీలు పెట్టినా అధికార్లు పట్టించుకోలేదు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఆ పాల్యం ప్రజలు ప్రాణ నష్టం జరిగినా తరువాత స్పందిస్తారా ఇంజనీరింగ్ అధికారుల్లారా అంటూ ప్రజల ప్రశ్నిస్తున్నారు దీనిపై ఉన్నతాధికారులు ప్రజా ప్రతినిధులు దృష్టి సారించి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని చౌదరి పాలెం ప్రజలు కోరుకుంటున్నారు.

ప్రజలకు ఇసుక ఇబ్బందులు లేకుండా ఏర్పాటు: మంత్రి నారాయణ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: జిల్లాలో ప్రజలకు ఇసుక ఇబ్బందులు లేకుండా త్వరగా డీసిల్టేషన్ పాయింట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఇరిగేషన్, మైన్స్ అధికారులకు సూచించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని శంకరన్ హాల్లో జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశం కలెక్టర్ ఆనంద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన మంత్రి నారాయణ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న మూడు ఇసుక డిపోలలో నిలవలు తగ్గిపోతున్న దృష్ట్యా ప్రజలకు ఇసుక ఇబ్బందులు లేకుండా డీసిల్టేషన్ పాయింట్లను గుర్తించి అనుమతులు పొంది ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. డీసిల్టేషన్ పాయింట్లు ప్రారంభమైతే ఇసుక పెద్ద ఎత్తున అందుబాటులోకి వస్తుందని అన్నారు. వీలైనంత తక్కువ ధరకు ప్రజలకు ఇసుక అందించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఇసుక విషయంలో గట్టిగా వ్యవహరించాల్సిందిగా ముఖ్యమంత్రి ఆదేశాలిస్తున్నారని , కనుక జిల్లాలో ఎక్కడ ఇసుక అక్రమాలు జరగకుండా పటిష్టంగా వ్యవహరించాలని అధికారులకు మంత్రి సూచించారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ ఇసుక డిపోలలో నిల్వలు తగ్గిపోతున్నందున డీసిల్టేషన్ పాయింట్లు అనుమతులు పొంది టెండర్లు పిలవడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎక్కువ పాయింట్లు ఏర్పాటు చేసినట్లయితే ప్రజలకు దగ్గరగా వుండి రవాణా ఖర్చులు తగ్గుతాయని అన్నారు. ఇసుకకు సంబం ధించిన సమస్యలు ఉన్నట్లయితే 0861- 2943569 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా తెలియజేయవచ్చని తెలిపారు. ఇసుక అక్రమాలను అరికట్టడానికి టీములను ఏర్పాటు చేశామని, అలాగే ఇసుక అక్రమాలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని మైన్స్ డిడి సమావేశంలో వివరించారు. ఈ సమావేశంలో జిల్లా పోలీస్ సూపరిండెంట్ కృష్ణ కాంత్. జాయింట్ కలెక్టర్ కార్తీక్, మైన్స్ డిడి శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఎస్. ఇ, కృష్ణ మోహన్, సబ్ కలెక్టర్ విద్యాధరి, ఆర్డీవోలు మరోలా, మధులత ఏఎస్పీ సౌజన్య పలువురు అధికారులు పాల్గొన్నారు.

నవాపేటలో అరుంధతీయ వాడలో పారిశుధ్య పనులు

విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు పంచాయతీలోని బిట్-3 సచివాలయ పరిధిలోని నవాపేట గ్రామాన్ని పట్టించుకోని పంచాయతీ అధికారులు అన్ని వార్తకు స్పందించిన పం చాయతీ కార్యదర్శి శనివారం నవా పేట గ్రామం అరుంధతీయ వాడలో డ్రైనేజ్ మరియు చెత్తను తోలగించి పారిశుధ్యం పనులు వేగవంతం చేసినకార్యదర్శి శ్రీనివాసులకు గ్రామ స్తులు అభినందనలు తెలియ జేశారు.

వ్యవసాయ అధికారులతో
అసిస్టెంట్ డైరెక్టర్ సమీక్ష సమావేశం

విశాలాంధ్ర- కందుకూరు రూరల్ : ఈ రోజు వ్యవసాయ సహాయ సంచాలకులు, కందుకూరు వారి ఆఫీసులో సహాయసంచాలకు పి అనసూయచే సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ప్రస్తుతం శాఖాపరంగా గా అమలు చేయబడుతున్న వివిధ పథకాల గురించి చర్చించడం జరిగింది.ప్రస్తుతం సాగుయోగ్యంగా వుండి కూడా నీటి కొరత వల్ల గానీ,వేరే ఇతర కారణాల వల్ల గాని బీడుపడి పంటలు లేని భూముల గురించి చర్చించారు.అదే విధం గా మండలాల వారీగా ఆయకట్టు ప్రాంతం అంటే నీటి పారకం వున్న భూము ల గురించి ,వేసిన పంటలు గురించి మాట్లాడారు.అదే విధంగాకౌలు రైతు కార్డ్స్ ఇతర శాఖాపరమైన.అంశాలకు సంబంధించిన లక్ష్యాలు సమీక్షించడం జరిగింది.ఈ సమావేశం లో మండల వ్యవసాయాధికారులు,వి.రాము,కందుకూరు,బి.రవి కుమార్, గుడ్లూరు, టి. అబ్రహం లింకన్ లింగ సముద్రం, టి. తిరుమల జ్యోతి మరియు టెక్నికల్ ఏవో సిహెచ్. దుర్గ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడిచే ప్రతిభా పురస్కారాలు

విశాలాంధ్ర-ముత్తుకూరు: మండలంలోని బ్రహ్మదేవం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న తెలుగు ఉపాధ్యాయుడు కే. మురళి ఈ ఏడాది మార్చిలో జరిగిన పదవ తరగతి ఫలితాల్లో స్కూలు నందు తెలుగులో నూటికి నూరు మార్కులు తెచ్చుకున్న విద్యార్థులను తన సొంత నిధులతో వారికి ప్రతిభా పురస్కారాలను అందజేశారు. 2023. 24 విద్యా సంవత్సరంలో బ్రహ్మ దేవం ఉన్నత పాఠశాలలో జరిగిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో బి .అభిషేక్, డి .హిమ శార్వాణిలు తెలుగు సబ్జెక్టులో 100కి 100 మార్కులు తెచ్చుకున్నారని ఉపాధ్యాయుడు మురళి తెలిపారు. అందువల్లే వారికి ఈ అవార్డు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. అలాగే ఈయడాది విద్యార్థులు కూడా అదే విధంగా తెలుగు సబ్జెక్టులో అధికమంది విద్యార్థులు 100కి 100 మార్కులు సాధించాలని తాను కోరుకున్నట్టు ఆయన తెలిపారు. విద్యార్థులకు తన సొంత నిధులతో ప్రతిభా పురస్కారాలు అందజేసిన ఉపాధ్యాయుడిని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ

విశాలాంధ్ర - కావలి: ఆగష్టు 9 వ తేదీ తెల్లవారుజామున కోల్కతా లోని ఆర్జీకర్ ప్రభుత్వవైద్య కళాశాలో పీజీ చేస్తున్న ట్రైనీ లేడీ డాక్టర్ అత్యంత పాశవికంగా గ్యాంగ్ రేప్ హత్యకు గురైన దుర్మార్గాన్ని నిరసిస్తూ ఈరోజు ఏరియా వైద్యశాల ఆవరణ నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు స్టేట్ ప్రెసిడెంట్ డా కర్నాటి రోహిత్ ఆధ్వర్యంలో హాస్పిటల్ వైద్యులు,నర్సులు వైద్య సిబ్బంది కావలి లోని స్వచ్ఛంద సంస్థలు ,మహిళా సంఘాలు ప్రజాతంత్రవాదుల సంఘీభావంతో భారీగా నిరసన ర్యాలీ జరిగింది. ప్లకార్డులు , చిత్రపటాలు,బ్యానర్స్ తో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ కోల్కతా ఆర్జీకర్ ప్రభుత్వ వైద్యకళాశాలోపీజీ మూడవ ఏడు చదువుతున్న 31 ఏళ్ల వయసున్న ట్రైనీ లేడీ డాక్టర్ విధినిర్వహణ చేస్తూ, విశ్రాంతి సమయంలో ఉండగా అత్యంత ఘోరంగా గ్యాంగ్ రేప్ హత్యలకు గురైందని నైట్ డ్యూటీ చేసే డాక్టర్లకు సిబ్బందికి సరైన సెక్యూరిటీ లేదనడానికి ఇది నిదర్శనం అన్నారు. పైగా సాక్ష్యాధారాలు దొరకనీయకుండా హాస్పిటల్ లోని వివిధ విభాగాలను ధ్వంసం చేస్తుంటే సెక్యూరిటీ హాస్పిటల్ సిబ్బంది ఏమి చేస్తున్నారు అని ప్రశ్నించారు. దీనివెనుక పక్కా ప్లాన్ ఉండివుంటుందని ఇది హాస్పిటల్ ఉన్నతాధికారులు , ప్రిన్సిపల్‌కు ఏమాత్రం తెలియకుండా జరుగుతుందా అని పలువురు అనుమానాలు వ్యక్తం చేశారు. ఇప్పటికి ఒకే ఒక్కడిని అరెస్టు చేయడం ఏమిటి అతని ద్వారా 9 రోజులైనా ఇంతవరకు నిజాలు ఎందుకు రాబట్టలేక పోతున్నారు పోలీసులు దీనివెనుక ఖచ్చితంగా రాజకీయ నాయకుల కుట్ర ఉండేవుంటుందని అభిప్రాయపడ్డారు.కోల్కతా ఆర్జీకర్ హాస్పిటల్ ట్రెయినీ లేడీ డాక్టర్‌ను అత్యంత ఘోరంగా అత్యాచారం చేసి చంపిన మృగాళ్లనం దరినీ పట్టుకుని త్వరితగతిన ఫాస్టాగ్ కోర్టులో అత్యంత కఠినమైన శిక్ష విధించాలని నేరప్రవృత్తి గల ఎందరికో ఇది హెచ్చరిక కావాలని డ్యూటీ టైం లో సెక్యూరిటీ కల్పించకుంటే నైట్ డ్యూటీలు చేసే ప్రసక్తిలేదని వైద్యుల భద్రత ప్రభుత్వ బాధ్యత అన్నారు.

సంఘీభావం తెలపడానికి

సమయం లేని డాక్టర్లు

కందుకూరు-విశాలాంధ్ర రూరల్: కందుకూరు ఏరియా ఆసుపత్రిలో పదుల సంఖ్యలో వైద్యులు ఉన్నప్పటికీ ఒకరిద్దరు మాత్రమే డాక్టర్ మౌమి త హత్యకు నిరసనగా ర్యాలీలో పాల్గొనడం విమర్శలకు తావిస్తోంది. వైద్య వృత్తిలో ఉంటూ వైద్యులకు ఇబ్బందులు తలెత్తిననేపథ్యంలో వాటిని పరిష్కరించుకోవడానికి గళ మెత్తాల్సిన విజ్ఞులైన, వైద్యులు నిరసన ర్యాలీకి దూరంగా ఉండి, ఆ కార్యక్రమాన్ని వైద్యేతర సిబ్బందితో మమ అనిపించడం ఏమిటని కందుకూరులోని విజ్ఞులు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. డాక్టర్లు ఈ కార్యక్రమంలో అత్యల్ప సంఖ్యలో పాల్గొనడం ఉద్యమానికి తి లోదికాలు ఇవ్వడమేనని పలువు ఆక్షేపి స్తున్నారు. దేశవ్యాప్తంగా డాక్టర్లు సమ్మెకు సిద్ధపడిన నేపథ్యంలో కందుకూరులో పదుల సంఖ్యలో ఉన్న ప్రైవేట్ ఆసుపత్రి వర్గాలు, ఈ సమ్మెకు దూరంగా ఉండటం మానవీయ కోణానికి వ్యతిరేకమని వారు అంటున్నారు.

ఉపరాష్ట్రపతికి సాదర వీడ్కోలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలంలోని స్వర్ణ భారత్ ట్రస్ట్ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిధిగాహాజరయ్యేందుకు విచ్చేసిన భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ దంపతులకు నెల్లూరు పోలీస్ కవాతు మైదానంలో గవర్నర్అబ్దుల్ నజీర్ దంపతులుసాదరంగావీడ్కోలుపలికారు ఉపరాష్ట్రపతి రాష్ట్ర పర్యటన కుప్రభుత్వప్రతినిధిగానియమితులైనరాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి ప్రత్యేక హెలికాప్టర్ లో ఉప రాష్ట్రపతి తో కలసి వెళ్లారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలోరాష్ట్రపురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్, జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్, జాయింట్ కలెక్టర్ కార్తిక్, కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి,ఆర్డీవోలు శీనా నాయక్, మలోల ఉన్నారు.

హత్యాచారం ఘటనపై వైద్య సిబ్బంది నిరసన

విశాలాంధ్ర- రాపూరు: కలకత్తా లో వైద్య కళాశాలలో జూనియర్ వైద్యురాలి పై అత్యాచారం అమానుష ఘ టనలకు నిరసనగా శనివారం రాపూ రు ప్రభుత్వ హస్పేటల్ వైద్యాధికారి ని డాక్టర్ సరస్వతి అద్వార్యంలో డాక్టర్ లు డాకటర్ హరీష్, డాక్టర్ నర్మదా, డాక్టర్ రేష్మ,డాక్టర్ గౌతమ్, తదితర డాక్టర్లు,సిబ్బందితో ఉద యం 9 గం లనుండి11గం లవరకు ఆసుపత్రిలో ఓ పి లను రద్దు చెసి నల్ల బ్యాడ్జీల తో నిరసన తెలుపుతు రాపూరు పట్టణ పురవీధుల్లో నో సెప్టి,నో డ్యూటీ అని ర్యాలీనిర్వహించి,రాపూరు మండల తాహిసిల్దార్ కార్యాలయం లో తాహిసిల్దార్ శ్యా మ్ సుందర్ రాజు కు వినతి పత్రం అందజెసి ఆగస్టు 9 వతేది కలకత్తా లో వైద్య కళాశాలలో జూనియర్ వైద్య రాలి అత్యాచారం అమానుష ఘటనలకు నిరసనగా జిల్లా లోని 52 ప్రాదమిక అరోగ్య కేంద్రం లోని వైద్యాధికారలు, వైద్యసిబ్బంది నిర సనగా నల్లబ్యాడ్జిలు దరించి నిరసన తెలియజెయడం జరిగిందని. నిందు తులనుపట్టుకోని విచారించి కఠిన చర్యలు తీసుకోవాలని,కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వాలు పనిచెసె వైద్యాధికార లు వైద్య సిబ్బందికి రక్షణ కల్పించే విధంగా చట్టాలు తీసుకోని రావా లని మిడియా తెలియజెసారు.

చిరంజీవి జన్మదిన సందర్భంగా గిరి ప్రదక్షణ

-యువత నాయకులు కొట్టే వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: ప్రముఖ హీరో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలలో భాగంగా అఖిల భారత చిరంజీవి యువత ఆధ్వర్యంలో, తమిళనాడు లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అరుణాచలం లో గిరి ప్రదక్షిణ నిర్వహించినట్లు, ఆ యువత నాయకులు కొట్టే వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ నాయకుడు చిరంజీవి సుఖ సంతోషాలతో జీవించాలని తాము గిరి ప్రదర్శన నిర్వహించామని తెలిపారు. వివిధ రాష్ట్రాల యువత నాయకులు ఆర్.స్వామి నాయుడు, చింతామణి మహేష్, నగేష్, వేల్పుల వెంకటేష్, కొట్టే వెంకటేశ్వర్లు, మేకల రవీంద్ర బాబు, సిహెచ్.వెంకటేశ్వరరావు, శివశంకర్ తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

పొగాకు వ్యతిరేక దినోత్సవ అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-ఉదయగిరి: స్థానిక పట్టణంలోని మేకపాటి గౌతమ్ రెడ్డి ప్రభుత్వ వ్యవసాయ కళాశాల విద్యార్థులు పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కళాశాల నుంచి బస్టాండ్ సెంటర్ వరకు విద్యార్థులు ప్లే కార్డులు చేత పట్టి పొగాకుకు వ్యతిరేకంగా పెద్దపెట్టిన నినాదాలు చేశారు. అనంతరం కళాశాల అసోసియేట్ డిన్ డాక్టర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ పొగాకు రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ముఖ్యంగా యువత పొగాకుకు మారక ద్రవ్యాలకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ అధికారి రమేష్, డాక్టర్ హీన, ప్రొఫెసర్ డాక్టర్ పాల్, సిబ్బంది పాల్గొన్నారు.

అక్కంపేట పంచాయితీ సమావేశం

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండలం అక్కంపేట పంచాయతీలో వాటర్ ప్లాంట్ నిర్వహణ గురించి శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ విస్తరణ అధికారి ఆదేశాల మేరకు వాటర్ ప్లాంట్ పేరు నిర్వహణ గురించి సమావేశం ఏర్పాటు చేశామని సర్పంచ్, బోర్డు మెంబర్ తో కలిసి చర్చించుకుని వాటర్ నిర్వహణపై నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారపరెడ్డి జాంబవతమ్మ, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

కాలుష్య నివారణకు చెట్లు పెంచాలి

విశాలాంధ్ర-ముత్తుకూరు: పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న ముత్తుకూరు మండలంలో కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు విరివిగా చెట్లు నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందని జనసేన సర్వేపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. శనివారం మండలంలోని బ్రహ్మదేవం ఉన్నత పాఠశాలలో జనసేన ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణపట్నం పోర్టు పరిసర ప్రాంతాలలో అనుబంధంగా అనేక థర్మల్ ప్రాజెక్టులు, పామ్ ఆయిల్ ఫ్యాక్టరీలు, ఆక్వా కంపెనీలు ఏర్పాటు అయ్యాయని ఆయా పరిశ్రమల నుండి వెలువడే కాలుష్యం కారణంగా ఈ ప్రాంతం అంతా కాలుష్యంతో నిండిపోయింది అన్నారు. ఈ కాలుష్య నివారణకు ఆయా పరిశ్రమల యాజమాన్యాలు చొరవ చూపించి గ్రీన్ బెల్ట్ కొరకు అధికంగా చెట్లు నాటాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే పాఠశాలల్లో కూడా చెట్లు నాటాలని అవి కూడా విద్యార్థులకు ఉపయోగపడే విధంగా పండ్ల మొక్కలు నాటడం వల్ల భవిష్యత్తులో వాటి ఫలాలు విద్యార్థులకు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మహిళ నాయకురాలు గంగ భవాని, రఫీ తదితరులు పాల్గొన్నారు

శ్రీ చెంచులక్ష్మి,శ్రీ ఆదిలక్ష్మి సామెత నరసింహ స్వామి వారికి

తిరుచ్చి పల్లకి సేవ, కళ్యాణం

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలం, పెంచలకోన క్షేత్రం నందు శని వారం సందర్భంగా ఉదయం గం.4 శ్రీ స్వామి వారికిఅభిషేకం,గం10.30 కి శ్రీ వార్లకు కళ్యా ణోత్సవం, మరి యు సాయంత్రం గం.5.30. లకు చెంచులక్ష్మి, ఆదిలక్ష్మి సమేత నరసిం హ స్వామి వారి కి తిరుచ్చి పల్లకి సేవ ప్రధానార్చకులు,వేదపండితుల మంత్రోచ్ఛరణలతో మంగళ వాయి ద్య, గిరిజనుల వాయిద్య నడుమ సహస్రదీపాలంకరణ సేవ(ఊంజల్ సేవ) వైభవంగా నిర్వహించడమైన దని భక్తులకు ఎటువంటి లోటుపా ట్లు లేకుండా క్యూలైన్ల ఏర్పాట్లు, మంచి నీరు సరఫరా,అన్నదానం మొదలగు కార్యక్రమా లు ఉప కమి షనర్ మరియు కార్యనిర్వహణాధి కారి కె.వి.సాగర్ బాబు ప్రత్యక్ష పర్య వేక్షనలో నిర్వహించడం జరిగింది.

సాగరంలో వైద్యసిబ్బంది నిరసన

విశాలాంధ్ర -అనంతసాగరం : అనంతసాగరం మండల కేంద్రంలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు మరియు వైద్య సిబ్బంది శనివారం తమ విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. కోల్ కతా లోని ఆర్‌జీకార్ మెడికల్ కాలేజీలో ట్రైనీడాక్టర్ పై లైంగికదాడి చేసి హత్యకు పాల్పడిన ఘటనపై తీవ్రంగా నిరసన తెలిపి వైద్యశాల ప్రధాన గేటు వద్ద నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వైద్యురాలిని హతమార్చిన నిందితులను కఠినంగా శిక్షించాలని, వైద్య సిబ్బందిపై అఘాయిత్యాలను అరికట్టే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులుడాక్టర్ శ్రావణి, ఎంత అసిస్టెంట్లు ఏఎన్ఎంలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రారంభమైన స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు

విశాలాంధ్ర-ఉదయగిరి: పట్టణంలోని ఆల్తూరి రామిరెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు ప్రారంభమయ్యాయి మొదటిరోజు స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు పియుటి ఉపాధ్యాయులు సమావేశంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని స్థానిక మండల విద్యాధికారి తోట శ్రీనివాసులు సందర్శించి ఆయన మాట్లాడుతూ పాఠశాల సముదాయ సమావేశములకు కేటాయించిన ఉపాధ్యాయులు తప్పనిసరిగా హాజరు కావాలని సమావేశాలు షెడ్యూల్ ప్రకారము ప్రతి కార్యక్రమమును తప్పనిసరిగా నిర్వహించవలెనని తెలియజేశారు. ఉదయగిరి పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు వి బాలకేశవులు పాల్గొన్నారు.

అత్యాచార నిందితులను అరెస్టు చేయాలి

విశాలాంధ్ర-కావలి: కావలి పశ్చిమ బెంగాల్లో వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కావలి బ్రిడ్జి సెంటర్‌లో జాతీయ వైద్య సంఘం చేస్తున్న నిరసనకు శనివారం సంపూర్ణ మద్దతు తెలియజేసిన సిపిఐ సీనియర్ నాయకులు బలిజేపల్లి వేంకటేశ్వర్లు దమ్ము దర్గాబాబు ఈ సందర్భంగా బలిజేపల్లి మాట్లాడుతూ పశ్చిమా బెంగాల్ నరగరంలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ పై సభ్య సమాజం తలదించుకునేలా విధంగా అత్యాచారం చేసి హత్య చేసిన నిందులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలని కోరారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టలన్నారు. వైద్యురాలు కుటుంబాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అదుకోవాలని డిమాండ్ చేశారు. నిత్యం ఏదో ఒక్క చోట మహిళలపై అగాయిత్యాలు జరుగుతున్న ప్రభుత్వాలు పట్టి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నాయని అయన విమర్శించారు. మహిళలపై దాడలు జరగకుండ శిక్షించటకు ప్రత్యేక చట్టాలు రూపొందించాలని అయన కోరారు.

సిద్దవరం ఎంపీపీఎస్‌లో స్కూల్ కాంప్లెక్స్ సమావేశం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మం డలం సిద్దవరం గ్రామంలోని ఎంపీపిఎస్ మెయిన్ స్కూల్ నందు శని వారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశా లు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోలా నాగేశ్వర రావు అధ్యక్షతన జరిగాయి. ఈ సమావేశం ఉదయం ప్రార్థనతో ప్రారంభమైంది. ఈ సమా వేశంలో వివిధ సబ్జెక్టులకు సంబం ధించిన వినూత్న బోధనా పద్ధతులు గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్దవరం ఎంపీపీ ఎస్ మెయిన్ పాఠశాల ప్రధానోపాధ్యా యిని షకీల, బి.అంకయ్య, కె.హజర త్తయ్య, షేక్. రియాజ్‌లు రిసోర్స్ పర్సన్‌లు గా వ్యవహరించారు. ఈ సమావేశానికి సిద్ధవరం కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు, రాపూరు కాంప్లెక్స్ పరి ధిలోని పాఠశాలల సహోపాధ్యా యులు హాజరయ్యారు.

ఎస్ఎంసి ఛైర్మన్‌గా మంచాల మాలకొండ రాయుడు

విశాలాంధ్ర. -వలేటివారిపాలెం: మండలంలోని అయ్యవారిపల్లె ఎంపియుపి స్కూల్లో ఎస్ఎంసి ఎన్నికల్లో ఎస్ఎంసి ఛైర్మన్గా మంచాల మాలకొండ రాయుడు వైస్ ఛైర్మన్‌గా తలపల కుమారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేగా వెంకటేశ్వర్లు కూడలి భాస్కర్ కుమ్మరి మాల్యాద్రి టెంకం కొండలరావు ప్రధానోపాధ్యాయులు టీచర్ హనుమంతరావు స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల వేతన సవరణ జరగకుంటే పోరాటం తప్పదు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు జిల్లా ఎన్ఎఫ్‌టిఈ బిఎస్ఎన్ఎల్ 8వజిల్లా మహాసభ శుక్రవారం నెల్లూరులోని రామకోటయ్య భవన్లో జరిగింది ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరైన సర్కిల్ సెక్రటరీ కే అంజయ్య మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులకు 2017 నుండి జరగవలసిన వేద వేతన సవరణ జరగలేదని దీనిపై కేంద్ర ప్రభుత్వానికి ఎన్నోసార్లు విన్నపించడం జరిగిందని అయితే కేంద్ర ప్రభుత్వం దీనిపైన స్పందించకపోవడం తో బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు పోరాటానికి సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని తెలియజేస్తున్నామని అన్నారు ఇటీవల బిఎస్ఎన్ఎల్ సీఎండీగా బాధ్యతలు బాధ్యతలు చేపట్టిన అధికారికి కూడా వేతనల సవరణలపై విన్నవించడం జరిగిందని ఆయన ఇంకా దీనిపైన అధిక ప్రభుత్వ వారితో మాట్లాడి తగి నిర్ణయాన్ని తెలియజేస్తానని తెలిపారని ఏది ఏమైనా కేంద్ర ప్రభుత్వం తక్షణమే బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులకు చెల్లించవలసిన వేదన సవరణను చెల్లించి వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉన్నదని బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల సంఘం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందని అన్నారు అనంతరం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది మొత్తం 15 మందితో ఈ కమిటీని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా బి రంగయ్య కార్యదర్శిగా కే సూర్యనారాయణ కోశాధికారిగా బి నాగరాజు లతో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి శేఖర్ కిషోర్ గౌరవ అధ్యక్షులు కే ఆంజనేయులు పలువురు బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు పాల్గొన్నారు

వైద్య సిబ్బంది నిరసన

విశాలాంధ్ర- ఉదయగిరి: మెడికల్ కాలేజీలో సామూహిక అత్యాచారానికి హత్యకు గురై జూనియర్ ట్రైనీ మహిళ డాక్టర్‌కు న్యాయం జరగాలని స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు వైద్య సిబ్బంది గంట పాటు విధులను బహిష్కరించి శనివారం నిరసన చేశారు. వైద్యశాల ప్రధాన ద్వారం వద్ద వైద్యులు అనూష,శివరాం వైద్య సిబ్బంది ప్లేకాడ్స్ పట్టుకొని పెద్ద ఎత్తున నినాదాలు చేసి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోల్కత్తాలో లో మహిళ జూనియర్ వైద్యురాలిపై జరిగిన సంఘటన అమానుషమని ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా కఠినమైన చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. వైద్య ఆరోగ్య ఉద్యోగస్తులకు భద్రత కరువైందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి చనిపోయిన ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఆమెపై దారుణానికి ఒడిగట్టిన వారిని ఎట్టి పరిస్థితులలో వదిలిపెట్టకూడదని కఠినంగా శిక్షించాలని తెలిపారు అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల నిరసనకు బిజెపి నాయకుల సంఘీభావం

విశాలాంధ్ర - కావలి: పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కోల్ కతాలో జూనియర్ డాక్టర్ పై హత్యాచార ఘటనకు నిరసిస్తూ కావలి ఏరియా హాస్పిటల్ నందు నిరసన చేస్తున్న వైద్యులకు భారతీయ జనతా పార్టీ కావలి పట్టణ అధ్యక్షులు కుట్టు బోయిన బ్రహ్మానందం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్ కత్తా నగరంలో యువ వైద్యురాలు హత్యాచార ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. కావలి ఐఎంఏ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసనకు సంఘీభావం తెలుపుతూ భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా నిందితులకు కఠిన శిక్ష వేయాలని అన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. కావలి ఐఎంఏ వైద్యుల నిరసనలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై సత్య కుమార్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి మంద కిరణ్ కుమార్, కూరాకుల సవీంద్రా,జలదంకి ఎంపీటీసీ కుట్టుబోయిన మాధవరావు, దేవుండ్ల రాకేష్ తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ పాఠశాలలో పెళ్లిరోజు వేడుకలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు పట్టణంలోని వాసవి క్లబ్ లెజెండ్స్, వనిత క్లబ్ల్ ల ఆధ్వర్యంలో ఈరోజు శనివారం వాసవి క్లబ్ జోనల్ చైర్మన్ కోట వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా కందుకూరు పట్టణంలో కోవూరు రోడ్డులోని జనార్ధన కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి పిల్లలకు మధ్యాహ్న భోజనం పంపిణీ చేయడం జరిగింది. ఈ సంద ర్భంగా స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జి. రామలక్షమ్మ మాట్లా డుతూ కందుకూరు వాసవి క్లబ్ సభ్యుల సహకారముతో మా స్కూల్ కు ఎన్నోసార్లు సహాయ సహకారాలు అందిస్తున్నారని ధన్యవాదాలు తెలిపారు. మంచి కార్యక్రమాలు ఎప్పుడూ కొనసాగుతూనే ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ లెజెండ్స్ ప్రెసిడెంట్ సేవా హృదయ రవ్వా శ్రీనివాసులు, సెక్రటరీ ఇన్నమూరి శ్రీనివాసులు, ట్రెజరర్ చీధెళ్ళ క్రృష్ణ,వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ కొత్తూరి నటరాజకుమారి, ఆర్.సి.ఎ. గుర్రం మంజుల కుమారి, జెడ్. సి. కోట వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి, గుర్రం అల్లూరయ్య, కోట నరసింహం, చీదెళ్ళ సోమశేఖర్,చీదెళ్ళ వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది విధుల్లోనే

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెపినాపిలో డాక్టర్లు, అరోగ్య సిబ్బంది అందరూ కూడా వారి వారి విధు ల్లోనే డ్యూటీలో ఉన్నారని వైద్యాధికారి డాక్టర్ సూ ర్య దర్మేంద్ర తెలియజేసారు. మండలంలో ఉన్న ప్రతి ఒక్క సచివాలయంలో వైద్య ఆరోగ్య సేవలు అం దించడం జరుగుతుంది. హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లలో కూడా వైద్య సేవ లు అందించడం జరుగుతుంది. ప్రతి శనివారం జరుగుతున్నటువంటి చిన్న పిల్లలకి టీకాలు గర్భవతులకు టీకాలు కార్యక్రమము యధావిధిగా జరుగుతుంది ప్రాథమిక ఆరోగ్య కేం ద్రం సిబ్బంది ఎవరు కూడా స్ట్రైక్ లో లేరు అందరూ కూడా వారి వారి డ్యూటీలో ఉన్నారు 104 సేవలు కూడా యధావిధిగాని మండలంలో జరుగుతూ ఉంది ఇది ప్రజలకు తెలి యజేయడమైనదని ప్రాదమిక అరో గ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సూ ర్య ధర్మేంద్ర తెలియజేసారు.

ఆశాపై విచారణ

విశాలాంధ్ర-అనంతసాగరం : అనంతసాగరం మండలం బొమ్మవరంగ్రామ ఆశ పై వచ్చిన పిర్యాదులపై శనివారం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధీర్ కుమార్ విచారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొమ్మవరం గ్రామానికి చెందిన పుత్తూరు చిట్టిబాబు ఆశ పై పలు అంశాలపై ఫిర్యాదు చేశారని డిఎంహెచ్వో ఆదేశాల మేరకు విచారణ చేశామని అన్నారు. బొమ్మవరం ఆరోగ్య కేంద్రం పరిధిలోని స్థానిక డాక్టర్, ఎం ఎల్ హెచ్పి, ఏఎన్ఎం, సూపర్వైజర్, హెల్త్ అసిస్టెంట్, ఆశ, గ్రామస్తులు వద్ద వివరాలు సేకరించామని నివేదికను డీఎంహెచ్వో కు అందజేస్తామని వివరించారు.

చికెన్ షాపులను తనిఖీ చేసిన కమిషనర్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు పట్టణంలోని రైతు బజార్ సమీపంలో ఉన్న పలు చికెన్ షాపులను శనివారం మున్సిపల్ కమిషనర్ కె.వి కృష్ణారెడ్డి తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన చికెన్ షాప్ నిర్వాహకులతో మాట్లాడుతూ చికెన్ షాపులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నాణ్యమైన చికెన్ అందించాలని చికెన్ వ్యర్థములను ఎక్కడంటే అక్కడ పడవేయరాదని తెలియజేశారు చికెన్ షాప్ నిర్వాహకులు విధిగా ట్రేడ్ లైసెన్స్ లో పొందాలని ప్రభుత్వ మార్గదర్శకాలకు లోబడి షాపులను నిర్వహించాలని ఆయన వారికి సూచించారు

ఎంఈఓ జానకిరామ్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర-అనంతసాగరం : అనంతసాగరం మండల ఎంఈఓ 1 గా విధులు నిర్వహిస్తున్న జానకిరామ్‌ను స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ సేవ పురస్కారం అందుకున్న తరుణంలో శనివారం శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ గోలి ప్రభాకర్ ఎంఈఓ 1 ఎంవి జానకిరామ్ కు అభినందనలు తెలిపి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ఆయన సేవను,ప్రతిభను గుర్తించిన ప్రభుత్వం ఉత్తమ సేవా పురస్కారాన్ని అందించిందని కొనియాడారు.

పశువుల సంత వేలం పాట నిర్వహణ

పాట హక్కును కైవాసం చేసుకున్న సాని వెంకటరమణయ్య

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు పశువుల సంతను స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు సాని వెంకట రమణయ్యవేలం పాటలో సొంతం చేసుకున్నారు. 12,10,000 రూ వేలం పాడారు. సర్పంచ్ కంచి పద్మమ్మ వైస్ సర్పంచ్, వైస్ సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి పంచాయతీ ఇంచార్జి కార్యదర్శి చెంచు ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం వేలం పాటనిర్వహించారు. వేలంపాటలో పాల్గొన్నవారు: ఇ ఓ పి ఆర్ డి ప్రసాద్, దండు చంద్రశేఖర్ రెడ్డి, చలగిరి ప్రసాద్ ,ఉడతా విజయ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ భూముల కౌలు వేలం వాయిదా

విశాలాంధ్ర-ముత్తుకూరు: బ్రహ్మ దేవం లోని శ్రీ కైలాస నాదేశ్వర కామాక్షి సమేత స్వామి ఆలయ భూముల కవులు వేలం పాటలు శని వారం ఆలయ ప్రాంగణంలో ఆలయ అధికారులు వేయగా సరైన పాట రానందున వాయిదా వేస్తున్నట్టు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మోహన్ తెలిపారు. ఆలయ భూముల కవులు వేలం పాటలు ప్రారంభమైన వెంటనే కొందరు పాట పాడేందుకు డిపాజిట్లు కట్టి బేలం పాటలు పాడేందుకు సిద్ధం కాక పాటలు నిర్వహించే సమయంలో గత్తై ఏడాది భూముల కవులు కంటే తక్కువగా వేలం పాటలు జరిగినందున వేలంపాట్లను వాయిదా వేస్తున్నట్టు ఆలయ అధికారులు తెలిపారు. దీంతో డిపాజిట్లను తిరిగి ఇవ్వడం జరిగింది. వారం రోజుల్లోగా తిరిగి వేలంపాటలు నిర్వహించడం జరుగుతుందని ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ఆలయ ఈవో చిరంజీవి, శ్రీ కామాక్షి సమేత కైలాస నాదేశ్వర స్వామి ఆలయ వంశపారంపర్య ట్రస్టీ కొత్తపల్లి రమేష్ కుమార్, జనసేన సర్వేపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ బొబ్బేపల్లి సురేష్ నాయుడు, మాజీ ఎంపీపీ నన్ను దీనయ్య, టిడిపి నాయకులు ఆలూరు విష్ణువర్ధన్ రావు, దాసరి సీనయ్య, పల్లికొండ సీనయ్య, సతీష్ నాయుడు, నాగరాజు, భాస్కర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శివ ప్రసాద్, పల్లాల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

మాలకొండ ఆలయ హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: అయ్యవారిపల్లె పంచాయతీలో వెలసి అన్న శ్రీ మాల్యాద్రి లక్ష్మి స్వామి దర్శనమునకు రాష్ట్ర నలుమూల నుండి భారీగా భక్తులు తరలి వచ్చినారు శనివారం ఒక్కరోజు ఆదాయం వీధి రూపాలలో రూ18.29.025 వచ్చినట్లు వలేటివారిపాలెం గ్రామ వాస్తవ్యులు ఓలేటి. నాగేశ్వరరావు వారి ఆదిలక్ష్మి మాల్యాద్రి లక్ష్మి స్వామి అన్నదాన కార్యక్రమానికి విరాళంగా రూ3.60.000 వేలు రూపాయలు ఇచ్చినట్లు శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి మాలకొండ ఆలయ డిప్యూటీ కమిషనర్ కేబీ శ్రీనివాసరావు తెలియజేశారు.

విద్యా కమిటీ ఎన్నికల్లో కిరణ్ ప్యానెల్ విజయం

విద్యా కమిటీ చైర్మన్ గా పోతుగుంట రమీజా

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండలం అక్కంపేట గ్రామంలోని నారపరెడ్డి సీతారామరెడ్డి జిల్లా ఉన్నత పాఠశాలలో కిరణ్ ప్యానల్ ఏకీగ్రీవంగా ఎన్నికలు జరిగింది. శుక్రవారం వరకు గతంలో జరిగిన విద్యాకమిటి ఎన్నిక రద్దు చేసి మళ్ళీ ఎన్నిక నిర్వహిస్తామంటూ నోటీసు ఇచ్చిన అధికారులు శనివారం ఉదయం అధికారులు ఎక్కడ విద్యాకమిటి ఎన్నిక ఆగిందో అక్కడ నుంచి ప్రారంభించడం జరుగుతుందంటూ నోటీసు అంటించి ఎన్నిక నిర్వహించి చైర్మన్, ఉప చైర్మెన్ ఎన్నిక నిర్వహించి ముగించారు. ఈ నెల మొదటి వారంలో నిర్వహించిన విద్యాకమిటి ఎన్నిక రసాభాసగా ముగిసిన విషయం పాఠకులకు తెలిసిందే. ఆ సమయంలో టిడిపి, జిల్లా కాంగ్రెస్ నాయకుడు నారపరెడ్డి కిరణ్ రెడ్డి మధ్య అరుపులు,కేకులు మధ్య చైర్మన్, ఉప చైర్మెన్ ఎన్నిక ఆగిపోయింది. అయితే శనివారం ఉదయం మళ్ళీ ఎన్నిక జరుగుతుందని చెప్పడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నికను బహిష్కరించారు. ఇదే సమయంలో జిల్లావిద్యా శాఖ అధికారులు నుండి ఎక్కడ ఎన్నిక ఆగిందో అక్కడ నుండి ఎన్నిక నిర్వహించాలంటూ పాఠశాల ప్రాధానోపాధ్యాయులు శ్రీనివాసులు రెడ్డికి తాఖీదులు పంపించారు. వెంటనే ఆయన ఆయన ఎన్నిక మొదటి నుండి నిర్వహించడం లేదని, కేవలం చైర్మెన్, ఉప చైర్మన్ ఎన్నిక మాత్రమే నిర్వహిస్తున్నామని తెలిపారు. గతంలో ఎన్నికైన విద్యాకమిటి సభ్యులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే విద్యా కమిటీ సభ్యులు పాఠశాలకు చేరుకుని విద్యా కమిటీ చైర్మన్ గా పోతుగుంట రమిజా, ఉపాధ్యక్షుడుగా మందా శ్రీనయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితోపాటు కోఆపక్షన్ మెంబర్లగా నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి, అంబటి శ్రీనివాసులు రెడ్డిని ఎన్నుకున్నారు. దీంతో గ్రామంలో ఉత్కంఠ తొలిగిపోయి ఊపిరి పీల్చుకున్నారు. ఎన్నికైన అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కోఆపక్షన్ సభ్యులతో ఏ.ఎం.ఓ పెంచలయ్య, ప్రదానోపాధ్యాయులు శ్రీనివాసులు రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. విద్యాకమిటి ఎన్నికలు నిర్వహిస్తున్నామని తెలపడంతో ఉద్రిక్తత చోటు చేసుకోకుండా ముందస్తుగా స్థానిక ఎస్.ఐ అజయ కుమార్ తన సిబ్బంది ని పంపించి బందోబస్తు ఏర్పాటు చేశారు. మొత్తం మీద జిల్లా కాంగ్రెస్ నాయకులు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి తన పట్టును నిలబెట్టు కోవడంతో పలువురు ఆయనతోపాటు కమిటీ చైర్మన్, ఉపాధ్యక్షుడు ను అభినందించారు.

జీ-తెలుగు మెగా ఈవెంట్ 'శ్రావణలక్ష్మి', ప్రేమలు వరల్డ్‌ర్



విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఆరంభం నుంచే అంతులేని వినోదం అందించడమే లక్ష్యంగా రియాలిటీ షోలు, సీరియల్స్, సూపర్ హిట్ సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తోన్న ఛానల్ జీ తెలుగు. ప్రేక్షకులకు మరింత వినోదం అందించేందుకు బుల్లితెర నటీనటులను కలిసే అవకాశం అందిస్తూ ఆదోనిలో ఆగస్ట్10 శనివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించింది. శ్రావణమాసం ప్రత్యేకంగా ఆదోని వేదికగా నిర్వహించిన జీ తెలుగు మెగా ఈవెంట్ 'శ్రావణలక్ష్మి'ని ఆగస్ట్ 18, ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రసారం చేయనుంది. వారం వారం సరికొత్త సినిమాలతో అలరించే జీ తెలుగు ఈ వారం మరో సూపర్ హిట్ సినిమా ప్రేమలుని వరల్డ్ టెలివిజన్ప్రీమియర్గాఅందించేందుకు సిద్ధమైంది. నస్లెన్ కె గఫూర్, మమితా బైజు నటించిన ప్రేమలు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ ఆగస్టు 18 ఆదివారం సాయంత్రం 5.30 గంటలకు జీ తెలుగులో మాత్రజీ తెలుగు ఇటీవల ఆదోనిలో ప్రముఖ నటీనటులతో శ్రావణమాసం ప్రత్యేక కార్యక్రమం 'శ్రావణలక్ష్మిమెగాఈవెంట్ని నిర్వహించి వీక్షకులకు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందించింది. ఈ కార్యక్రమం ఆదివారం జీ తెలుగులో ప్రసారం కానుంది. మీ అభిమాన యాంకర్ లాస్య వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ కార్యక్రమం ప్రేక్షకులకు వినోదం పంచింది. జీ తెలుగు ప్రేక్షకులను మెప్పిస్తూ విజయవంతంగా కొనసాగుతున్న జాబిల్లికోసం ఆకాశమల్లే, మా అన్నయ్య సీరియల్స్ నటీనటులు ఈ వేదికపైనుంచి తమ అభిమానులతో పాలు పంచుకున్నారు. ఈ వేదికపై నటీనటులంతా రక్షాబంధన్ సంబరాలు ఘనంగా జరుపు కున్నారు. ఇక, ఎవర్గ్రీన్ సరిగమప గాయకులైన లక్ష్మీగాయత్రి, సమీర ప్రత్యేక ప్రదర్శన వీక్షకుల హృదయాలను హత్తు కుంది. జీ తెలుగు తారలు, అభిమానులతో సంగ్రామంలా సాగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదోని శాసనసభ సభ్యులు పీ.వీ. పార్థసారథి హాజరై అందరిలో మరింత ఉత్సాహం నింపారు. ఈ వేదికపై నిరుపేదల కోసం సోషల్ వెల్ఫేర్ సొసైటీని నిర్వహిస్తూ ప్రజాసంక్షేమం, సేవ కోసం పాటు పడుతున్నసునీతను సన్మానించారు. వినోదాన్ని రెట్టింపు చేసేందుకు ప్రేమలు సినిమాని వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా అందిస్తోంది జీ తెలుగు. గిరీష్ ఎ.డి దర్శకత్వం వహించిన ప్రేమలు సినిమా కథ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ అయిన సచిన్ చుట్టూ తిరుగుతుంది. ఈ వీకెండ్ ధమాకా డబుల్ వినోదాన్ని మిస్సవకుండా ఉండాలంటే మీ అభిమాన తారలు సందడి చేసిన 'శ్రావణలక్ష్మి' మెగా ఈవెంట్తోపాటు, హృదయాన్ని హత్తుకునే కథతో సాగే ప్రేమలు సినిమాని తప్పక చూడండి.

వైద్యుల నిరసనకు ఎమ్మెల్యే సంఘీభావం

విశాలాంధ్ర – కావలి: కలకత్తా లోని మెడికల్ జూనియర్ డాక్టర్పై జరిగిన అత్యాచార ఘటనను నిరసిస్తూ కావలి ఏరియా హాస్పిటల్ నందు నిరసన చేస్తున్న వైద్యులకు కావలి ఎమ్మెల్యే వెంకటకృష్ణారెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ లో విధుల్లో ఉన్న వైద్యురాలిపై అత్యాచారం హత్య బాధ కలిగించింది అన్నారు ఇలాంటి ఘటనలపై కఠినంగా వ్యవహరించాలి అని వైద్యుల్లో మనోధైర్యం నింపేందుకు వచ్చానాని కావలిలో వైద్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను

విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో నెల్లూరు జిల్లాల్లో
దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.

పనిచేయవలసిన మండలాలు :
నెల్లూరు రూరల్, కావలి రూరల్, ఆత్మకూరు, ఎ.ఎస్.పేట, కలువాయి,
సైదాపురం, పొదలకూరు, టి.పి.గూడూరు, వెంకటాచలం, ఇందుకూరుపేట,
చేజర్ల, కోవూరు, బుచ్చిరెడ్డిపాలెం, సంగం, అల్లూరు, దుత్తలూరు.
వింజమూరు, కొడవలూరు, దగదర్తి

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబరు: 8074872332